

ప్రజాహితమే ధ్యేయం..



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న అతిథులు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ
- ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రజాహితమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సమర్థవంతమైన పాలన అందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందుంజలో ఉంచేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు సాగాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్అలీ మాట్లాడుతూ.. అరవై యేండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో ప్రజా పాలన దిగ్విజయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధిని కేవలం 21 నెలల పాలనలో చేసి చూపించామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షిషా, ఎంపీ నగేష్, ఎస్పీ అఖిల్ మహాజన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్ర, ఆర్డీవో స్రవంతి, జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, ఏఎస్పీ సురేంద్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

షబ్బీర్అలీని కలిసిన ఆడె గజేందర్

నేరడిగొండ : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీకి పెన్‌గంగా గెస్ట్ హౌస్‌లో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆయన వెంట ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, గిమ్మ సంతోష్, ప్రవీణ్ రెడ్డి,డేరా కృష్ణారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఎస్టీసెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెడ్మాకి ఆనంద్‌రావు, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, యండి సద్దాం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో....

ఉట్నూర్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని జెండాలను ఆవిష్కరించారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ప్రజాపాలన కార్యక్రమానికి స్కౌట్ విద్యార్థులు ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తాను ఆహ్వానించి వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహాత్మాగాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయగీతం ఆలాపన తర్వాత జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం ఐటీడీఏ ద్వారా కృషి చేయడం జరుగుతుందని (మిగతా 6వ పేజీలో...)



ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పీవో ఖుష్బుగుప్తా

ఏజెన్సీలో వడ్డీ మాఫియా

మితిమీరిన వేధింపులు

- చిరువ్యాపారులే టార్గెట్‌గా అడ్డగోలు దందా
- తాజాగా ఇంద్రవెల్లిలో ఒకరి ఆత్మహత్య
- ఎస్పీ కొరడా ఝులిపించినా మారని తీరు
- ఆగని రోజువారి వసూళ్లు



ఏజెన్సీ ప్రాంతంలోని ఇంద్రవెల్లి మండల కేంద్రం

ఆదిలాబాద్, సెప్టెంబరు17 (ఆంధ్రజ్యోతి): అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న కొంతమంది వడ్డీ వ్యాపారులు అడ్డగోలు దందాలకు ఎగబడుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో వడ్డీవ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండాపోతుంది. ఆర్థిక పలుకుబడి, రాజకీయ అండతో మరింతగా రెచ్చిపోతున్నారు. వ్యవసాయ, వ్యాపార పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. జిల్లాకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యాపారులు జిల్లాలో వడ్డీ వ్యాపారాన్ని యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో తమకున్న పరిచయాలతో వడ్డీ వ్యాపారాన్ని విస్తరింప చేసుకుంటున్నారు. అవసరానికి డబ్బులు ఇవ్వడంతో బాధితులు కూడా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకాడుతున్నారు. జిల్లాలో ఇంద్రవెల్లి, ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్, బేల, నార్నూర్ మండలాల్లో జోరుగా వడ్డీ వ్యాపారం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వడ్డీ వ్యాపారుల పై కొరడా ఝులిపించినా మళ్లీ అదేతంతు కనిపిస్తుంది. తాజాగా ఇంద్రవెల్లి మండల కేంద్రం బుద్దనగర్ కాలనీకి చెందిన దహికాంబ్లె రాము (40) అనే సైకిల్ మోటార్‌మెకానిక్‌ను ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన ఓ బడా వడ్డీ వ్యాపారి వేధింపులకు గురిచేయడంతో తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం జిల్లాలో కలకలం రేపుతుంది. అసలు నిబంధనల ప్రకారం వడ్డీ వ్యాపారం నిర్వహించాలంటే ప్రభుత్వ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది.అలాగే నిర్వహించిన వ్యాపారానికి కొంత సొమ్మును పన్ను రూపంలో కూడా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. కాని ఎలాంటి నియమ నిబంధనలు,అనుమతులు లేకుండానే కోట్ల రూపాయల దందా చేస్తూ భారీగా దండుకుంటున్న అధికార యంత్రాంగం మామూలుగానే తీసుకోవడంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బరితెగిస్తున్న వ్యాపారులు...

ఎస్పీ అఖిల్ మహాజన్ ఇటీవల వడ్డీ వ్యాపారుల పై కొరడా ఝులిపించినా వ్యాపారుల తీరు మాత్రం మారలేదు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు చేసి హక్కుపత్రాలు, భూ రిజిస్ట్రేషన్ పత్రాలు, స్టాంప్ పేపర్లను స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు కూడా నమోదు చేశారు. అయినా గుట్టుచప్పుడుకాకుండా వడ్డీ వ్యాపారులు దందా కొనసాగిస్తున్నారు. ఇంద్రవెల్లి ఘటనలోను కేసు నమోదు ఆలస్యంగా కావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వ్యాపారుల కొత్త ఎత్తుగడలు...

ఏజెన్సీలో వ్యాపారులు కొత్త ఎత్తుగడలను వేస్తున్నారు. కొంత మందిని గ్రూపులుగా ఏర్పాటు చేస్తూ అప్పులను అంటగడుతున్నారు. ఇందులో ఏ ఒక్కరూ చెల్లించకపోయినా మిగతా వారిపై భారం మోపుతున్నారు. దీంతో ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఎన్నో నిబంధనలు, షరతులు విధిస్తున్నా వడ్డీ వ్యాపారులు మాత్రం ఆధార్‌కార్డు ఆధారంగా గంటల వ్యవధిలోనే అప్పులు ఇచ్చేస్తున్నారు. గత్యంతరం లేకనే ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

రూ.10 చొప్పున వడ్డీ... తట్టుకోలేక ఆత్మహత్య



దహికాంబ్లేరాము (40). ఇతను ఇంద్రవెల్లి మండల కేంద్రంలో సైకిల్ మోటార్‌మెకానిక్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వ్యాపార నిమిత్తం జూన్ మాసంలో జవహర్‌లాల్ అనే వడ్డీ వ్యాపారి వద్ద రూ.10చొప్పున వడ్డీకి రూ.20వేలను అప్పుగా తీసుకున్నాడు. ఆర్థిక పరిస్థితులు బాగలేక పోవడంతో మూడు కిస్తీలను చెల్లించ లేదు. దీంతో వడ్డీ వ్యాపారి తీవ్ర వేధింపులకు గురిచేయడంతో ఈ నెల 10న పురుగుల మందు తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు బాధితున్ని రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. దీంతో స్థానికంగా కలకలం రేగింది. వడ్డీ మాఫియా వేధింపులు పెరిగాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహిళల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యం

- స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను ప్రారంభించిన ఎంపీ, కలెక్టర్



వైద్యపరీక్షలు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎంపీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ గోడం నగేష్

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆరోగ్యంపై దృష్టిసారించాలని, వారు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు సైతం బాగుంటాయని ఎంపీ గోడం నగేష్ అన్నారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా స్వస్థ్‌నారీ సశక్త్ అభియాన్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే బుధవారం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వర్చువల్‌గా పథకాన్ని ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని హమాలివాడ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో అభియాన్‌ను కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా టీబీ రోగులకు కిట్లను అందించారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్ర, డీఎంహెచ్ ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సాధన, టీబీ నియంత్రణ కమ్యూనిటీ సుమలత, డీడబ్ల్యూఓ మిల్క, ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రమ అశోక్, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ... మహిళల ఆరోగ్యం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. తన పుట్టిన రోజు స్వస్త్ నారీ సశక్తి అభియాన్‌ను ప్రారంభించి.... మహిళల ఆరోగాయ్ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పథకంలో భాగంగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించడంతో పాటు అన్ని రకాల మందులను ఉచితంగా అందిస్తారని తెలిపారు. కలెక్టర్ రాజర్షి షా మట్లాడుతూ.. పీహెచ్‌సీల్లో ఇప్పటి వరకు జ్వరం, నొప్పులు, డయోరియా లాంటివి చూసేశారని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 91 వైద్య శిబిరాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం అంబులెన్సుల ద్వారా రోగులను తీసుకువచ్చి వైద్య సేవలు వినియోగించేలా ప్రణాళికలు చేశామన్నారు. మహిళలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గిరిజనుల ఆర్థిక ప్రగతికి ఐటీడీఏ ప్రోత్సాహం

- పీవో ఖుష్బుగుప్తా

ఉట్నూర్, సెప్టెంబరు17 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని 25 పీవీటీజీ గ్రామాలలో కేంద్రాలు ఏర్పాటు చేసి పనిముట్లు అందించామని అన్నారు. కనిష్టంగా 50 మందితో గరిష్టంగా 118 మంది కోలామ్, తోటి లబ్ధిదారులతో ఒక సంఘంగా ఏర్పాటు చేసి వారితో చిన్న పరిశ్రమలు స్థాపింప చేశామన్నారు. ఈ పరిశ్రమలలో ఏడు మిని దాల్ మిల్స్ ఏర్పాటు చేశామని, ఈ యూనిట్లలో దాల్ ప్రాసెసింగ్ మిషనరీ ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. గాదిగూడ మండలం వర్కవాయిలో మినిదాల్ మిల్ స్థాపన, ట్రైనర్సపై అవగాహన శిక్షణ బుధవారం అందించామని తెలిపారు. వర్కవాయిలోని వన్‌ధన్ వికాస కేంద్రంలో లబ్దిదారులకు శిక్షణ అందించామని అధికారి పేర్కొన్నారు.

వాణిజ్య పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మేనేజర్ రాథోడ్‌శేషరావు

ఉట్నూర్, సెప్టెంబరు17 (ఆంధ్రజ్యోతి): రైతులు వాణిజ్య పంటల సాగుపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రజామిత్ర రైతుసహకార సంస్థ మేనేజర్ రాథోడ్‌శేషరావు అన్నారు. బుధవారం మండలంలోని షాంపూర్‌దాల్‌మిల్‌లో ఏర్పాటు చేసిన రైతు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికఎరువుల వాడకాన్ని తగ్గించి అందుబాటులో ఉన్న సేంద్రీయ ఎరువుల వాడకంపై దృష్టి పెట్టాలన్నారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి అధిక దిగుబడులు అందుకునేలా కష్టపడాలన్నారు. రైతుసంఘాల సభ్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో మార్కెటింగ్ అంశాలపై లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతు సంఘాల బలోపేతం గురించి వివరించారు. కార్యక్రమంలో గంగాధర్, జుగాదిరావ్, శివరాజ్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



పత్తి రైతును వివరాలు అడిగి తెలుసుకుంటున్న అనిల్ యాదవ్

తలమడుగు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గత 20 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తలమడుగు మండలంలోని కుచిలాపూర్. సాయిలింగి. సుంకిడి గ్రామాల్లోని పం టలు దెబ్బతిన్న పత్తి పంట పొలాలను ఆయ న పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాల కారణంగా నియోజకవర్గంలో దాదాపు 20 వేల ఎకరాల్లో పంట నష్టవాటిల్లిందన్నారు. అధికారులు సర్వే చేశారు కానీ ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 25 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మం డల కన్వీనర్ తోట వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి., కేదరేశ్వర్, ఎస్కే అబ్దుల్లా రెడ్డి, కేమ శ్రీకాంత్, ఎలుగు ప్రేమందర్, మర్రి ఎంకన్న యాదవ్, నిమ్మల సుదర్శన్ రెడ్డి, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు

బోథ్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సోనాలలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు బోరి రవీందర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు జరిపారు. కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు సభ్యులు జీవీ రమణ మాజీ మండల అధ్యక్షులు సుభాష్, సూర్య, మురళి కచ్చకాయల హరీష్, మానాల శేఖర్, రంజిత పాల్గొన్నారు.

జైనథ్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదినాన్ని పురస్కరించుకోని బుధవారం జైనథ్ ప్రభుత్వ ప్రాథమిక ఆర్యోగ కేంద్రములో బీజేపీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్‌సీ సెల్ మండల అధ్యక్షులు జి. సత్యనారమణ నాయకులు పి.సంతోష్ రెడ్డి, సీహెచ్ లింగారెడ్డి, సంతోష్, ఎం.అడెల్లు పాల్గొన్నారు. మోది జన్మదినాన్ని పురస్కరించుకోని బీజేపీ సాత్నాల మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

బజార్ హత్నూర్ : మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రజల జీవితంలో మార్పును తీసుకొచ్చిన ఘనత మోదీకే చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొత్త శంకర్, సూది నందు, నానం రమణ, గజానంద్, ఈశ్వర్, నాగోరావు, సుకుదేవ్ రాజు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధికి సంబంధించిన నిధులు, పంట నష్టపరిహారం, ఏకీకృత పాఠశాల ఏర్పాటు తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఇటీవల కురిసిన వర్షాలతో నియోజకవర్గంలో అనేక రహదారులు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మతులతో పాటు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం మంజూరు చేయాలని కోరా రు. నియోజకవర్గంలో 5,576 మంది రైతులకు సంబంధించి 8,566 ఎకరాల్లో పం టలు నష్టపోయారని వివరించారు. నియోజకవర్గంలో వెనుకబడిన వర్గాలతోపాటు అనేక మంది గిరిజనులు ఉన్న నేపథ్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో అవసరమైన స్థలసేకరణ చేపట్టి ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు చేశారు.

ఆధార్‌సెంటర్ ప్రారంభించాలని వినతి

నేరడిగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కొన్ని నెలలుగా మూతపడి ఉన్న ఆధార్‌సెంటర్‌ను పునః ప్రారంభించాలని నేరడిగొండ మండల యువకులు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ కలీంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఆధార్ కార్డులో ఉన్న తప్పులు సరిచేసుకోవాలన్న, కార్డు అప్డేట్ చేసుకోవాలన్న, కొన్ని నెలలుగా ఆధార్ సెంటర్ మూతపడి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇచ్చోడ ఆధార్ సెంటర్ ఇటీవల తిరిగి ప్రారంభమైనా నేరడిగొండ ఆధార్ సెంటర్ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఔత్సాహికులు మీసేవ కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ రాజశేఖర్, ఏలేటి మనోజ్ రెడ్డి, బొంతుకుల శ్రీను, కుంచపు గోవింద్, బాక్రే ప్రశాంత్ ఉన్నారు.

తలమడుగు: మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బ్లూ భీమ్ యూత్ సభ్యులు బుధవారం తహసీల్దార్ రాజమోహన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మండల జనాభా ప్రాతిపదికన ప్రజల సౌలభ్యం కోసం ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

తలమడుగు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల మంజూరులో లబ్ధిదారులు ఎవ రు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ధిపొం దాలని కోరారు. అదేవిధంగా పథకాలు రాని లబ్ధిదారులు అధికారులు సంప్రదించాలని ప్రతినెల మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించామన్నారు. కొంతమందికి. ఆసరా పిం ఛన్లు, గ్యాస్ సబ్సిడీ నిధులు, ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫీ కాలేదని, దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో ఎంపీడీవో శంకర్, ఎంపీఈఓ వినోద్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ప్రమో ద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, కిసాన్ మిత్ర కోఆర్డినేటర్ మేకల రమాకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రజాసేవాభవన్ ఆవరణలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ సంబరాలలో భాగంగా పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,కొండ గంగాధర్,సిడ్మకే ఆనందరావు,గుడిపల్లి నగేష్,మునిగెల నర్సింగ్, బండారి సతీష్, రామ్ కుమార్, అహ్మద్, ఇమ్రాన్, ప్రవీణ్ రెడ్డి, దేవిదాస్ పాల్గొన్నారు. రిటైర్డ్ ఎంఈఓ కోల నర్సింలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

'ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలి'

నేరడిగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి అవుతుందని వైద్యాధికారి సద్దాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో హెల్త్ సూపర్ వైజర్ ఎ. సంతోష్ , ఆర్. స్వర్ణ లత, హెల్త్ ఎంఎల్‌హెచ్‌పీలు వనిత ఉన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : మండలంలోని అంకోలిలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రధానమంత్రి మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నుంచి మహాత్మాగాంధీ జన్మదినం అక్టోబర్ 2 వరకు స్వస్తి నారి శ్వాశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ సర్ఫరాజ్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సర్ఫరాజ్, ఆరోగ్య పర్యవేక్షకులు బి.సుభాష్, మేరీ, స్టాఫ్ నర్స్ రాజ్య లక్ష్మి, ప్రతిమ, సింధు, ల్యాబ్ టెక్నీషన్ సమీ, హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

పంటల సాగును పరిశీలించాలి : సీఐ

బోథ్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): భూ యజమానులు తమ భూములను కౌలుకు ఇస్తే ఏ పంటను సాగు చేస్తున్నారనే విషయాన్ని పరిశీలించాలని బోథ్ సీఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బజార్హత్నూర్ మండలంలో ఓ భూమి యజమాని రైతుకు కవులు కింద భూమిని ఇస్తే కౌలుకు తీసుకున్న రైతు గంజాయి సాగు చేశామన్నారు. అనవసరంగా ఈ రకమైన కేసుల్లో ఇరుక్కోవద్దని భూమి యజమానులను కోరారు.

వాహనాల తనిఖీ

బజార్ హత్నూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో 108, 109 అమ్మఒడి వాహనాలను జీవీకే సంస్థ క్వాలిటీ ఆడిటర్ ఫయాజ్, జిల్లా కో-ఆర్డినేటర్ రాజశేఖర్‌లు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల్లో ఉన్న (మెడికల్ ఎక్విప్ మెంట్స్) ఆక్సిజన్ సిలెండర్,ఫస్ట్ ఎయిడ్ కిట్స్, లైఫ్ సపోర్టు సిస్టమ్స్, ఫైర్ సిలెండర్‌తో పాటు ఆర్‌సీ, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేశారు.

ఇన్‌చార్జి ఎంపీవోగా శ్యామ్‌సుందర్ రెడ్డి

నేరడిగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల ఇన్‌చార్జి ఎంపీవోగా శ్యామ్‌సుందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీవో లక్ష్మణ్ డీఎల్‌పీవోగా పదోన్నతిపై నిర్మల్ జిల్లా భైంసాకు వెళ్లారు. సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్యాంసుందర్ రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

అమరుల త్యాగాలు మరువలేనివి



నార్నూర్‌లో జాతీయ గీతం ఆలపిస్తున్న బీజేపీ నాయకులు

నార్నూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నార్నూర్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షులు బిక్కు రాథోడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ప్రకాష్, శ్రీకాంత్, యువ మోర్చ అధ్యక్షులు బోల, దేవిదాస్, శ్రీకాంత్, రాజు బర్కుంబే, సావాన్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ టౌన్ : వీరతెలంగాణ విప్లవ సాయుధ పోరాటంలో చరిత్ర లేని, త్యాగం చేయని బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ ప్రపంచం గుర్తించదగిన వర్గ పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని మతాల మధ్య జరిగిన కొట్లాటగా చిత్రీకరించి విమోచన పేరుతో రాద్ధాంతం చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని బుధవారం ఏర్పాటు చేసిన సెమినార్ లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు బండి దత్త్రాతి, కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ టౌన్ : బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా ఎంపీ గోడం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. రక్తదానం చేసిన వారికి ఎంపీ పండ్ల రసాలు అందించి అభినందనలు తెలిపారు. నాయకులు సురేష్, ఉష్కం రఘుపతి, వేద వ్యాస్, మయూర్ చంద్ర, దినేష్ మాటోలియా, సంతోష్, రాకేష్, గంగారెడ్డి, దయాకర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, నిరుపేదలు, రైతులు, సామాన్యుల పక్షాన బీఆర్ఎస్ ఎల్లవేళలా నిలబడి వారి కోసం పోరాడుతుందని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈమేరకు మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ... రైతుల సంక్షేమంపై పట్టనట్లుగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం... చివరికి గ్రూప్ వన్ అభ్యర్థులను సైతం అరెస్టులు చేస్తూ నిరంకుశ వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు.

నేరడిగొండ : నిజాం నిరంకుశ పాలనకు స్వస్తి పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత దేశంలో విలీనమైన రోజున తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ సాబ్లె కిషోర్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలో గల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఇచ్చోడ : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు తహరే రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్మరించుకున్నారు.

పాఠశాల విద్యార్థికి ప్రథమ బహుమతి

ఉట్నూర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): హిందీ దివస్ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో మండలంలోని సాలెవాడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి వాగ్మారే సంఘచరణ్ కు ప్రథమ బహుమతి లభించింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించి వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సాలెవాడా పాఠశాల విద్యార్థి ప్రథమ బహుమతి అందుకోవడం గర్వకారణంగా ఉందని పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం జాదవ్ సంగీత అన్నారు. జాతీయ భాష హిందీ దేశాన్ని ఏకతాటిపై తీసుకొచ్చి స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిందని అన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో... కలెక్టర్ రాజర్షి షాతో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లా క్రైస్తవ సంఘం అధికారులు, పాస్టర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. క్రైస్తవ స్మశానవాటికకు భూమి, బీసీసీ కుల ధృవీకరణ పత్రం, క్రైస్తవ కమ్యూనిటీ హాల్ వంటి సమస్యలను పాస్టర్‌లు ఆయనకు వివరించారు. వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చైర్మన్ భరోసా కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యామల దేవి ఉన్నారు.

ఎమ్మెల్యే చొరవతో రహదారులకు మహర్దశ

నేరడిగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీకి పెన్‌గంగా గెస్ట్ హౌస్‌లో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన వెంట ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గిమ్మ సంతోష్, ప్రవీణ్ రెడ్డి, డేరా కృష్ణారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్మాకి ఆనంద్ రావు, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, యం.డి సద్దాం తదితరులు పాల్గొన్నారు.

బోథ్: తమ గ్రామానికి ఉన్న రోడ్ అంతా బురదమయంగా మారిందని శాసనసభ్యులు జాదవ్ అనిల్‌కు విన్నవించగా రోడ్డు పూర్తి చేసుకోమని ఆదేశాలు ఇవ్వడంతో బుధవారం రోడ్డు పనులను ప్రారంభించామని గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ పేర్కొన్నారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించడంతో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులమంతా కలిసి రోడ్డుపై మొరం పోయించుకోవాలన్నారు.

నేరడిగొండ : నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన వంజరి మధు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం, చోళమద్ది నడిపి నర్సయ్య కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం వారి కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాహితమే ధ్యేయం

(5వ పేజీ తరువాయి)

గిరిజనుల సమగ్ర విద్య వైద్య ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఏపీవో జనరల్ దామోదర్‌స్వామి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూ టీ డైరెక్టర్ జాదవ్‌అంబాజి, ఏజెన్సీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొడిమెత మనోహర్, ఐటీడీఏ ఈఈ జాదవ్‌తానాజి, డిప్యూటీ ఈఈ శివప్రసాద్, పీహెచ్‌ఓ గడిమల్ల సందీప్‌కుమార్, పీవీటీజీ ఏపీఓ మేస్రం మనోహర్, నాగభూషణంలతో పాటు మాజీ ర్పంచ్‌లు బొంత ఆశరెడ్డి, మరుసుకోల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ యువరాజ్ మర్మాట్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాంప్రసాద్, తహసీల్దార్ కార్యాలయంలో ప్రవీణ్‌కుమార్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

బోథ్ : మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ప్రభుత్వ కార్యాలయాలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో దుర్గం రాజేశ్వర్లు వారి వారి కార్యాలయం ఎదుట జాతీయ జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, సహకార సంఘం డైరెక్టర్ ఎల్. పోశెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు జి పోతన్న బత్తుల రమేష్ పాల్గొన్నారు.

సిరికొండ : మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

బజార్ హత్నూర్ : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్యాం సుందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సంజయ్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

బోథ్ : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు జాతీయ జెండాను ఎగరవేశారు. అంతేగాక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీవో రమేష్, సీఐ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వరరావులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

గంజాయి సాగుచేసిన ఇద్దరికి రిమాండ్

బోథ్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తమ పంట పొలాల్లో 60 గంజాయి మొక్కలు సాగు చేసిన బాలేరావ్ అనిల్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. బజార్ హత్నూర్ మండలంలోని తిండి శివారంలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం రావడంతో కౌలు రైతులతో పాటు యజమానిని రిమాండ్ చేశామన్నారు.

ఆస్పత్రిలో విధులకు అటంకం కలిగించిన ముగ్గురిపై కేసు

బోథ్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల విధులకు అటంకం కలిగించిన ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని ఎస్ఐ శ్రీ సాయి తెలిపారు. ఇటీవల బోథ్ ఆసుపత్రిలో డాక్టర్లపై దాడికి ప్రయత్నించడంతో పాటు సిబ్బందిపై దాడి చేయడంతో సెక్యూరిటీ గార్డ్ వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవి అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. కేసు నమోదు చేశామని త్వరలో రిమాండ్ చేస్తామన్నారు.

విద్యుత్‌షాక్‌తో ఆవు మృత్యువాత

జైనథ్ సెప్టెంబర్ 17 : బోరజ్ మండలంలోని కేదార్‌పూర్‌లో మంగళవారం రాత్రి సావాపూరి రుకెరావు అనే రైతు చేందిన ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. కేదాపూర్ గ్రామస్తుల కథనం ప్రకారం.... ఆవు పశువుల పాకలో ఉండగా పైన విద్యుత్ వైర్లు తెగి ఆవుపై పడటంతో ఆవు మృతి చేందింది.

రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

బోథ్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతన్న ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి. చంటి సహకార సంఘం డైరెక్టర్ చట్ల ఉమేష్‌లు కోరారు. బుధవారం మండల కేంద్రం సమీపంలోని పత్తి పంట సాగు భూములను పరిశీలించారు. కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ మడవి గంగారం ఉన్నారు.

పిల్లలకు పోషకాహారం అందించాలి

బోథ్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల పాటు పోషణ్‌బి కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను అంగన్‌వాడీ సెంటర్లలో అమలుపరిచి పిల్లలకు పోషకాహారం అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీడీపీవో వినూత్న సూచించారు. బుధవారం శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



జాతీయ జెండా ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు



కుభీర్‌లో విమోచన దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



కుంటాల జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కమల్‌సింగ్

నర్సాపూర్(జి)/నిర్మల్‌రూరల్/కుంటాల/కుభీర్/కడెం సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండల తహసీల్దార్ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం నుంచే కార్యాలయ ఆవరణ పండుగ వాతావరణాన్ని తలపించింది. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, వీరుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం తెలంగాణ ప్రజలు చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పటి రజాకార్ల దురాగతాలు, తెలంగాణ సాయుధ పోరాటం, చివరికి సెప్టెంబరు 17, 1948న హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఆయన వివరించారు. ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ విమోచన దినం కేవలం ఒక చరిత్ర కాదని, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి, పోరాట పటిమకు ప్రతీక అని అన్నారు. ప్రజలందరూ ఈ స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ వాహిద్‌ఉద్దీన్, గిర్దావర్‌లు సుమలత, నవత జ్యోతి, కొత్తగా నియమితులైన గ్రామ పాలనాధికారులు (పీజీవో), మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక నాయకులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, గంగారెడ్డి, మంగ్లారపు మల్లేష్, అరుగుమీది రామయ్య, బర్కుంట గంగారాం, ఉమా మహేష్‌తో పాటు పలువురు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని జెండాకు సెల్యూట్ చేసి అమరులకు నివాళులర్పించారు. ఈ వేడుకలు తెలంగాణ విమోచన దినోత్సవ స్ఫూర్తిని మరోసారి చాటి చెప్పాయి. నిర్మల్‌లోని డా. కావేరి గ్రంథాలయంలో రాంజీ గోండు స్మారక సమితి, డా. అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ వీరుల త్యాగాలకు నివాళులర్పించారు. రాంజీ గోండు స్మారక సమితి కన్వీనర్, కావేరి ఫౌండేషన్ కోఆర్డినేటర్ పోలీస్ భీమేష్ మాట్లాడుతూ.. నేల త్యాగల గడ్డ అని మొదటి స్వాతంత్ర్య సంగ్రామం కంటే ముందే ఈ ప్రాంతం నిజాం నిరంకుశత్వానికి, దోపిడీదారు ఆగడాలకు వ్యతికేకంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఎందరో యోధులు పోరాడి వీర మరణం పొందారని వారి ప్రాణ త్యాగాలే మనం ఇప్పుడు అనుభవించే స్వేచ్ఛని కొనియాడుతూ ఆ మహనీయుల త్యాగ ఫలం చరిత్ర పుటల్లో నిలవాలని పాఠ్యాంశంగా చరిత్ర పుటల్లో నిలిచి భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ దీపక్, రాజమణి, అరుణ్, గౌతమ్, అతిక్, నిఖిత, సంజన, శ్రావణి, పవన్, విశాల్, రాజేశ్వర్, సత్యం పాల్గొన్నారు.

కుంటాల మండలంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ కమల్ సింగ్, వ్యవసాయాధికారి విక్రమ్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు. మండల కేంద్రం కుభీర్‌లో బుధవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ దగ్గర కొమురం భీం విగ్రహ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పడిపెల్లి గంగాధర్, మ్యాకల నర్సప్ప, కందూర్ సాయినాథ్, స్వామి, బోయిడి అభిషేక్, లింబాద్రి, నాగేష్, శేఖర్, బీజేపీ కార్యకర్తలున్నారు. కడెం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ కడెం మండల అధ్యక్షులు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ పార్టీ నాయకులు కార్యక్తలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మోహన్ నాయక్, సీనియర్ నాయకులు జక్కుల సత్తన్న, మండల ప్రధాన కార్యదర్శులు పి. శ్రీరామ్, రావర్తి శ్రీనివాస్, మండల నాయకులు కల్లెం రమణారెడ్డి, డి. తిరుమలయ్య, పాలకుర్తి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి రైతు మృతి

పెంబి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి, పసుపు పంట దెబ్బతినడంతో మనస్తాపం చెంది పెంబి మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన రైతు బొమ్మెన పెద్దులు(51) పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పెంబి ఎస్సై హన్మాండ్లు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మెన పెద్దులు తన రెండు ఎకరాల పొలంలో పత్తి, పసుపు పంట వేశాడని, కురుస్తున్న వర్షాలకు పంట కొట్టుకుపోయిందని మనస్తాపం చెంది మంగళవారం పొలంలో పురుగుల మందు సేవించడంతో గమనింమచిన వారు ఆయనకు నిర్మల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడికి కొడుకు, కూరుతు ఉన్నారు.

మేకపై చిరుత దాడి

తానూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని హిప్నెల్లి శివారులో బుధవారం బెజ్జరపు గంగాధర్ అనే మేకల కాపరి మేకల మందను తీసుకొని వెళ్లగా ఒక మేకపై చిరుత దాడికి పాల్పడింది. దీంతో మేకల కాపరి కేకలు వేయడంతో మేకను చిరుత వదిలి పారిపోయింది. చిరుతను చూసి మిగత మేకలు భయబ్రాంతులకు గురికావడంతో మేకల మందును ఊళ్లోకి తీసుకెళ్లాడు. చిరుతా సంచారంలో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలి

భైంసా, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు, ఆరోగ్య పరిరక్షణకు మహిళలు అధిక ప్రాధాన్యతనివ్వాలని భైంసా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.ఆకాష్, ఏరియా ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణురాలు డా.బోస్లే పద్మావతిలు సూచించారు. బుధవారం భైంసా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇందులో భైంసా బస్తీ దవాఖాన వైద్యాధికారి డా.కమలేష్, భైంసా ఐసీటీసీ కౌన్సిలర్ విలాస్‌తో పాటు వైద్య,ఆరోగ్యశాఖకు చెందిన పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

ఖానాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పోషణ మాసం నెలరోజుల కార్యక్రమాలను రోజువారీ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అంగన్‌వాడీ టీచర్లకు ఎంపీడీవో రత్నాకర్ రావు సూచించారు. బుధవారం మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో రైతు వేదికలో ఖానాపూర్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ - బి, పఢాయ్ - బి శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సీడీపీవో శ్రీలత, సూపర్‌వైజర్లు శ్యామల, రజనీదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నెహ్రూ, సర్దార్ పటేల్‌ల చాకచక్యంతో నిజాం పాలన అంతమొందింది

ఖానాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేళ్లు చాకచక్యంగా వ్యవహరించి హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ పాలనను అంతమొందించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజుర సత్యం, అంకం రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవింద్, మాజీ కౌన్సిలర్ కిషోర్ నాయక్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, నాయకులు జన్నారపు శంకర్, జహీర్ హైమద్, ద్యావతి రాజేశ్వర్, షారుక్ ఖాన్, తదితరులున్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండాపూర్ వద్ద ఎస్సై లింబాద్రి ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మీ, ప్రవళిక బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై లింబాద్రి తెలిపారు. ఈ సందర్భంగా రెండు డ్రగ్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రతీ భారతీయుడి గుండెల్లో విశ్వాసం నింపిన మోదీ

ఖానాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి భారతీయుడి గుండెల్లో విశ్వాసం నింపిన నాయకుడని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ కొనియాడారు. బుధవారం నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఖానాపూర్‌లో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు పార్టీ నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రితేష్ రాథోడ్ మాట్లాడుతూ... ప్రపంచ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన గొప్ప నాయకుడిగా నరేంద్ర మోదీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఖానాపూర్‌లోని పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రితేష్ రాథోడ్ సైతం రక్తదానం చేసి మోదీపై తన అభిమానాన్ని చాటుకు న్నారు.

ఘనంగా విమోచన దినోత్సవం...

ఖానాపూర్‌లోని తెలంగాణ చౌక్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు సర్దార్ వల్లభాయ్ పటేల్ విముక్తి కలిగించారన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే సెప్టెంబరు 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను నిర్వహిస్తామన్నారు. నాయకులు ఆ పార్టీలో చేరారు. దస్తురాబాద్ మండలానికి చెందిన మాజీ పీఏసీఎస్ చైర్మన్ భూమన్న సహా పలువురు పార్టీలో చేరగా వారికి కాషాయ కండువాను వేసి రితేష్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, పార్టీ నాయకులు అనిల్ రావు, ఎనగందుల నారాయణ, పెద్ది రమేష్, ప్రధాన కార్యదర్శులు కంతి లింబాద్రి, దాసరి శ్రీనివాస్, కొండవేణి తదితరులున్నారు.

మళ్లీ పోటెత్తిన బాసర గోదావరి



బాసర వద్ద పరవళ్లు తొక్కుతున్న గోదావరి నది

బాసర, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బాసర గోదావరికి మళ్లీ వరద పోటెత్తింది. ఎగువన మహారాష్ట్ర నుండి లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. భక్తులు స్నాన ఘట్టాలన్నీ నీటమునిగాయి. సరస్వతీ అమ్మవారి ఆలయం నుండి గోదావరికి వెళ్లే రహదారి నీటి వరద ముంచెత్తింది. నాలుగు అడుగుల వరకు నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బాసర - ఓని గ్రామాల మధ్య గల వాగు వంతెనై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో రెండు రోజుల నుండి వాగుకు అటువైపు గల ఎనిమిది గ్రామాలకు బాసర మండల కేంద్రంతో బంధాలు తెగిపోయాయి. రాకపోకలు నిలిచి పోయాయి. వర్షం లేకున్నా బాసరలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో వరదరావడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పదిహేను రోజుల క్రిందట భారీ స్థాయిలో వరద వచ్చి సరస్వతీ అమ్మవారి ఆలయం వద్ద గల దుకాణాలు ప్రైవేటు లాడ్జీలు నివాసాలు చుట్టూ వరద వచ్చిన విషయం తెలిసిందే. ఇలా 15 రోజుల వ్యవధిలో ఎలాంటి భారీ వర్షాలు లేనప్పటికి బాసర వాసులు, ఇక్కడ రైతులు గోదావరి వరద కష్టాలు ఎదుర్కొంటున్నారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

భైంసా/భైంసా రూరల్/సోన్/కుంటాల /దస్తురాబాద్/ముథోల్/కుభీర్,సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసాలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బీజేపీ శ్రేణులు భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. పట్టణ పరిధిలోని ప్రధాన కూడలీల్లో పార్టీ ప్రతినిధులు మిఠాయిల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్రమోదీ చేపట్టిన సంస్కరణల మూలంగా ప్రపంచంలోనే భారత దేశం అగ్రబాగంలో దూసుకపోతోందన్నారు.బీజేపీ పార్టీ శ్రేణులు ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన సంస్కరణలు, సాధించి విజయాలపై రోడ్డు మార్గాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. మండలంలోని చుచుంద్ గ్రామంలో బుధ వారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ బూత్ అధ్యక్షులు జింకోడ్ యోగేష్, తా లోడ్ గణేష్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం సిద్దేశ్వ రుడి ఆలయంలో మోదీ ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిర్మల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడా రు. మోదీ అనేకమైన ధైర్యశాలి నిర్ణయాలను, భారత పౌరులకు అనేక సంక్షేమ పథకాలు, రైతులకు ఎరువులపై సబ్సిడీ, 370 ఆర్టికల్ రద్దు, జీఎస్టీ తగ్గింపు, గతంలో పాకిస్థాన్‌కు బుద్ధి చెబుతూ ఆ దేశాన్ని ఏకాకి చేసినటు వంటి ఘనత మన ప్రధాన మంత్రిదన్నారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు.



తహసీల్దార్ కార్యాలయంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

విపత్తుల నిర్వహణపై అవగాహన

నర్సాపూర్(జి), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విపత్తుల సమయంలో ప్రజలను ఎలా రక్షించుకోవాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడానికి నర్సాపూర్‌లో జాతీయ విపత్తుల సహాయ క దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందం ఆధ్వర్యంలో ఒక అవగాహన కా ర్యక్రమం నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి వచ్చిన పాల్గొన్నారు.

విపత్తుల గురించి వివరణ..

ఈ సందర్భంగా ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు విద్యార్థులకు, ఇతర హాజరైన వారికి భూ కంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి వివరించారు. భూకంపం వచ్చినప్పుడు టేబుల్ కింద లేదా గది మూలల్లో తల దాచుకోవడం, వరదలు వచ్చినప్పుడు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడం, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడం వంటి ప్రాథమిక జాగ్రత్తలను డెమోల ద్వారా చూపించారు. విపత్తు సమయంలో భయపడకుండా ధైర్యంగా ఎలా వ్యవహరించాలి అనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు..

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ విపత్తు నిర్వహణపై ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో ప్రజలకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్ పాటు నాయబ్ తహసీల్దార్ వాహిదుద్దీన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సుమలత, నవత జ్యోతి, ఇతర మండల కార్యాలయ సిబ్బంది, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్‌డీఆర్ఎఫ్ బృం దం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విపత్తుల గురించి ప్రజలకు ఒక స్పష్టమైన అవగాహన కల్పించడంలో సఫలమైందని చెప్పవచ్చు.

పలు కుటుంబాలకు పరామర్శ

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మంజులాపూర్ మాజీ సర్పంచ్ దర్శనం సాయన్న మంగళవారం ఉదయం గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం ఉదయం దర్శనం సాయన్న కుటుంబాన్ని పరామర్శించారు. సాయన్న భార్య, కుమార్తెను పరామర్శించారు.

రిటైర్డ్ ఇంజనీర్ కామారపు జగదీశ్వర్‌ను..

విశ్రాంత ఇంజనీర్ కామారపు జగదీశ్వర్ ఈ మధ్యన గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్నారు. బుధవారం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లో వారి గృహానికి వెళ్లి పరామర్శించారు.

రైతులకు తప్పని రహదారి కష్టాలు

» కట్టెలతో వంతెన నిర్మించుకున్న కొత్తూరు గ్రామ రైతులు

తలమడుగు , సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన రైతులు కట్టెలతో వంతెన నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 20 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామం నుంచి కొత్తూరు చెరువు, వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారితో పాటు కల్వర్టు పూర్తిగా కొట్టుకపోవడంతో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రాకపోకలు ఇబ్బంది ఎదురవుతున్నాయని పలు మార్లు సంబంధిత శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ఎవరు స్పందించడం లేదన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పొలాలకు, ఎరువులు, పశువులు, వ్యవసాయ సామగ్రి తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు ఎవరు కూడా స్పందించకపోవడంతో చేసేది ఏమీ లేక రైతులంతా కలిసి కట్టెలతో



కొత్తూరు గ్రామ శివారు ప్రాంతంలో కట్టెలతో వంతెన నిర్మించుకున్న రైతులు

తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రైతులు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి శాశ్వతంగా కల్వర్టు నిర్మించాలని రైతులు కోరుతున్నారు. కాగా ఇటీవల మం



డలానికి మంజూరైన పొలం బాట రోడ్డు పనులు కేవలం రాజకీయ నాయకుల, వ్యవసాయ పొలాలకే మట్టి రోడ్లు మంజూరు అయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యం



30 పడకల ఆసుపత్రిలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి



అంగన్‌వాడీ టీచర్లతో..

» నర్సాపూర్ (జి)లో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం

» బీజేఎల్పీ నేత, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నర్సాపూర్(జి), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ప్రత్యేక కార్యక్రమం చోటు చేసుకుంది. బీజేఎల్పీ నేత, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రా రంభించారు. మహిళలకు పోషకాహారం, ఆరోగ్యం, అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం కూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని, తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడానికి అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కర్యాక్రమం నేటి నుంచి అక్టోబరు 2 వరకు కొనసాగుతుందని, ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ఎమ్మెల్యే ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి త్వరగా నయం కావాలని ఆకాంక్షించారు.

ఆశా వర్కర్ల సమస్యలు, ఎమ్మెల్యే హామీ..

ఈ కార్యక్రమానికి వచ్చిన ఆశా వర్కర్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని చుట్టుముట్టి తమ సమస్యలను విన్నవించుకున్నారు. తాము చాలా తక్కువ జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నామని, తమ జీవితం చాలా ఇబ్బందుల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని, తమ జీవితాలను పెంచే లా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని ఆయనను వేడుకున్నారు. ఆశా వర్కర్ల విజ్ఞప్తిని సావధానం గా విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. రెండు సంవత్సరాలు ఓపిక పట్టండి రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మీకు హామీ ఇస్తున్నానని స్పష్టం చేశారు. ఈ హామీతో ఆశా వర్కర్లలో కొంత ఆశ చిగురించింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, సూపరింటెంట్ గోపాల్ సింగ్, డాక్టర్ సూర రాకేష్, డా. ప్రమోద్ చంద్రారెడ్డి, డాక్టర్ సురేందర్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, మండల బీజేపీ నాయకులు నరేందర్, శ్రీకాంత్ రెడ్డి, దత్తురాం, అర్జున్, మహిపాల్, ప్రవీణ్, గంగాధర్, విజయ్, సుధాకర్, బొప్పారం సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. అంత్యక్రియలకు అవరోధం



మత్తడి వాగు నీటి ప్రవాహం నుంచి మహిళలను తరలిస్తున్న దృశ్యం

ఉట్నూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మత్తడి గూడా గ్రామంలో గిరిజన వృద్ధురాలు కుమ్ర పారుబాయి (70) బుధవారం మృతి చెందడంతో కురిసిన భారీ వర్షానికి అంత్యక్రియలకు అవరోధం ఏర్పడింది. మత్తడి గూడా గ్రామ సమీపంలో ఉన్న వాగుపై లో లెవల్ వంతెన ఉండడంతో భారీ వర్షానికి వాగు ప్రవహించడంతో అంత్యక్రియల కోసం వచ్చిన ప్రజలు అక్కడే నిలిచిపోయారు. రెండు గంటల పాటు ప్రవహించిన వాగు నీటి ఉధృతికి గ్రామానికి ఇతర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు చేరుకోకపోవడంతో గ్రామానికి చెందిన యువకులు కొందరు వాగులో నిలబడి ఒక్కొక్కరిని గ్రామం వైపు పట్టుకుని తరలించారు. బంధువులు గ్రామానికి చేరుకున్న అనంతరం కుమ్ర పారుబాయికి అంత్యక్రియలు నిర్వహించామని రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమంగం విషంరావు తెలిపారు. గ్రామ సమీపంలో ఉన్న లోలెవల్ వంతెనపై భారీ వంతెన మంజూరు చేయాలని జిల్లా అధికారులను కోరుతున్న ఫలితం కనిపించడం లేదని తద్వారా ప్రతి వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు ఎన్నో జరుగుతున్నాయని తెలిపారు.

వీడీసీలపై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలి

● హైకోర్టు న్యాయవాది, మోకుదెబ్బ జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్ గౌడ్



మాట్లాడుతున్న బాలసాని సురేష్ గౌడ్

నిర్మల్ టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్య నగర్‌లోని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ నివాసంలో మంగళవారం జరిగిన దాడి అక్రమ అరెస్ట్‌పై మోకుదెబ్బ జాతీయ, రాష్ట్ర నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం తన నివాసంలో అమరవేణి నర్సాగౌడ్‌ను పరామర్శించి అనంతరం సమావేశంలో రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది మోకుదెబ్బ జాతీయ అధికార ప్రతినిధి బాలసాల సురేష్ గౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్‌లు మాట్లాడుతూ... నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై గత 20 సంవత్సరాల నుండి భౌతిక దాడులు చేస్తూ గౌడ కులస్తుల తాటి, ఈత చెట్లను నరికివేస్తూ, తగుల బెడుతున్నారని ఆరోపించారు. గౌడ కమ్యూనిటీ హాల్‌పై దాడి చూసి ఫర్నిచర్ విరగొట్టి బైకులను ధ్వంసం చూసి ఆబ్కారి శాఖ అధికారులను, ఆఖరికి మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులు చేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని వీడీసీ సభ్యులు కుల, సాంఘిక బహిష్కరణలు చేస్తూ, గౌడ కులస్తులపై హత్యా ప్రయత్నాలు చేస్తున్న తాళ్ల రాంపూర్ వీడీసీ సభ్యులపై క్రిమినల్, నాన్ బేలబుల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వచ్చింది ఒకరికి.. కట్టింది మరొకరు

» ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో అవకతవకలు
» పంచాయతీ కార్యదర్శి తప్పిదంతో మారిన లబ్ధిదారుల పేరు
» నిజం బయటపడడంతో ఫిర్యాదు చేసిన బాధితుడు
» రూ. లక్షకు పంచాయితీ తేల్చిన గ్రామపంచాయితీ కార్యదర్శి
» ఇచ్చోడ మండలం నర్సాపూర్‌లో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

ఇచ్చోడ, సెప్టెంబరు, 17 (ఆంధ్రజ్యోతి): ఒకే పేరుతో ఉన్న ఇద్దరిలో ఒకరికి మంజూరైన ఇల్లు మరొకరు నిర్మించడంతో మొదలైన సమస్య పాలనాధికారి వద్దకు చెరిన ఘటన నర్సాపూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగుచేసింది. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయి. కాగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ముస్లె నందబాయి భర్త సంతోష్ అనే మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికి అసలు లబ్ధిదారుకి కాకుండా అదే పేరు మీద ఉన్న ముస్లె నందబాయి భర్త మారుతీ అనే మహిళకు పంచాయతీ అధికారి సంక్షన్ లేటర్‌ను అందించారు. దీంతో వారు నివసిస్తున్న ఇల్లును కూల్చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టారు. పూనా ది పూర్తయినప్పటికీ ఇల్లు నిర్మాణం డబ్బులు విడుదల కాకపోవడంతో ఈ తతంగమంతా బయట పడింది. మొదటిదశ ఇంటి నిర్మాణం పూర్తికాగానే బిల్లు ఇంకా రావట్లేదని ఆరాతీయగా.. అసలు లబ్ధిదారుడి అకౌంట్లో బిల్లుకు సంబంధించి రూ. లక్ష వచ్చాయి. దీంతో అసలు లబ్ధిదారురాలిని పంచాయితీ కార్యదర్శి బ్యాంకుకు తీసుకెళ్లి వచ్చిన డబ్బులను ఇల్లు కట్టుకునే వారి అకౌంట్లోకి ట్రాన్స్‌ఫర్ చేయించినట్లు తెలిపారు. ఈ విషయం అసలు లబ్ధిదారురాలి కుటుంబసభ్యులకు తెలవడంతో పంచాయితీ అధికారిని నీలదీయగా బదిలీ చేసిన లక్ష రూపాయలను ఐదు రోజుల గడువులో తేదీ 10సెప్టెంబరు 2025 రోజున మీ ఇంటి నిర్మాణానికి ప్రొసిడింగ్ కాపీతో పాటు మీకు డబ్బులు చెల్లిస్తానని పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయితీలో నలుగురి సమక్షంలో జరిగిన పంచాయితీలో లిఖీత పూర్వకంగా రాసి ఇచ్చాడు. గడువు ముగిసినప్పటికీ కార్యదర్శి డబ్బులు చెల్లించకపోవడంతో బాధితుడు సోమవారం ప్రజావాణీ కార్యక్రమానికి హాజరై తమ గోడును పాలనాధికారితో వెల్లబుచ్చుకున్నారు. లబ్ధిదారు ఫోటో దిగకుండా బిల్లు మంజూరవడం ఏలా సాధ్యమవుతుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కొందరూ చేతులు తడుపుతున్నారని దానికి తోడు అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



ఇల్లు నిర్మాణం చేపట్టిన ముస్లె నందబాయి భర్త మారుతీ

విచారణ చేపడతాం
- సత్యానంద్, ఎంపీడీవో, ఇచ్చోడ



ఒకరి పేరిట మంజూరైన ఇల్లు మరొకరు నిర్మించుకున్న విషయం తెలిసింది. ఈ విషయంపై కలెక్టర్ కార్యాలయం నుంచి వివరణ కోరారని పూర్తి విచారణ చేసి నివేదికను అందిస్తామన్నారు. పంచాయితీ కార్యదర్శి సునీల్ నాయక్‌ను విచారించామని పేర్లు ఒకేలా ఉండడం వల్ల పొరపాటు జరిగిందని సమాదానం ఇవ్వడం జరిగింది. విచారణ చేపట్టి నివేదికను అందజేస్తాం.

వేడుకగా విశ్వకర్మ జయంతి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ గోడం నగేష్ కార్యక్రమంలో పాల్గొని శ్రీ వి శ్వకర్మ మహర్షి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బీసీడీడబ్ల్యూం రాజలింగు పాల్గొన్నారు.

వైభవంగా వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

మద్విరాట్ పోతలూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి ఉత్సవాలను పట్టణంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాల పేరిట రెండు రోజుల పాటు వేడుకలను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగానే ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి వీర బ్రహ్మేంద్ర స్వామిని కొలిచారు. ఉత్సవాల్లో మాజీ మంత్రి జోగురామన్న, బీజేపీ నాయకురాలు చిట్యాల సుహాసిని రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, బండారి దేవన్నలతో పాటు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆలయంలో అతిథులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ.... కులవృత్తులకు జీవం పోసిన విశ్వకర్మల ఆలోచన విధానం ఎంతో స్పూర్తివంతమైందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కులవృత్తులకు విశేష ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 27 సంఘాలకు చెందిన బీసీ భవన్‌ను నాలుగున్నర ఎకరాలలో నిర్మించామని, ఆయా కులాల్లో ప్రసిద్ధి గాంచిన మహనీయుల విగ్రహాలను సైతం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రం అమలు చేస్తున్న విశ్వకర్మ పథకం విధివిధానాలపై మరింత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఇచ్చోడ బ్రహ్మంగారి ఆలయంలో..

ఇచ్చోడ: ఇచ్చోడ మండల కేంద్రంలోని విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సామన్‌పెల్లి సుదర్శన్, ఉపాధ్యక్షుడు మామిడి గుండయ్య, గౌరవ అధ్యక్షుడు గోపి, మల్లేష్, సంతోష్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని విశ్వకర్మ భవన్‌లో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెనుకబడిన విశ్వకర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రంగు రాజు, ఆదిలాబాద్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి చలమ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యక్షులు రూపేష్, కస్తూరి, పాపేశ్వర్, నాంపల్లి చంద్రమోహన్, మురళి, సురేష్, వైద్య సాగర్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ..

సకల లోకాల గొప్ప శిల్పీ భగవాన్ విశ్వకర్మ

మావల: భగవాన్ విశ్వకర్మ సకల లోకాల్ని నిర్మించిన గొప్ప శిల్పి అని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ మేరకు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.



వీర బ్రహ్మేంద్ర స్వామి పూజలు చేస్తున్న మాజీ మంత్రి రామన్న



ఇచ్చోడలో విశ్వకర్మ జయంతి వేడుకలు జరుపుకుంటున్న సంఘ సభ్యులు



బోథ్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొన్న విశ్వకర్మలు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
తెలంగాణ విమోచన దినోత్సవం


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణను నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్మరించుకున్నారు.ఎంతో మంది యోధుల పోరాటంతో నిజాం, రజాకార్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని, అందుకే బీజేపీ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేనల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, సుంకరి సాయితో పాటు తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ పెద్ద చెరువును పరిశీలన

సోన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడ్తాల్ గ్రామంలో భారీ వర్షాలకు తెగిపోయిన పెద్ద చెరువును బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి పంట నష్టపోయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెరువు తెగిపోవడంతో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని, ఇసుక మేటలతో అపార నష్టం కలిగిందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఏనుగు ఎలియాస్ మార వెంకట్ రెడ్డిని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. వెంకట్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి(85) ఈ నెల 14న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, బాపురెడ్డి, సరికెల గంగన్న, గాండ్ల చిన్నయ్య, అడ్వాల రమేష్, సురకంటి ముత్యం రెడ్డి, ఉన్నారు

వరదల వల్ల నష్టపోయిన
రైతులను ఆదుకుంటాం

» ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య


చెరువు కట్టను పరిశీలిస్తున్న ఫైనాన్స్ కమిషన్ చైర్మన్

సోన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పరిశీలించిన ఆయన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బం ది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

తెగిపోయిన పెద్ద చెరువు
కట్టను పరిశీలిస్తున్న మాజీ మంత్రి


చెరువుకట్టను పరిశీలిస్తున్న మాజీ మంత్రి

సోన్,సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కడ్తాల్‌లో ఇటీవల కురిసిన వర్షాతో పెద్ద చెరువు కట్ట తెగిపోయింది. కాగా బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కడ్తాల్ గ్రామాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెరువు కట్ట బలహీనంగా మారడంతో తెదిపోయి క్రింద ఉన్న రైతులకు పంట నష్టం చేకూరిందని, రైతులకు ప్రభుత్వ పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, కుం టల వద్దకు వెళ్లవద్దని సూచించారు. స్వయంగా చెరువు సమీపంలో కాలి నడకన నడుస్తూ పరిసరాలను పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఆయన వెంట ధర్మాజీ రాజేందర్ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, శ్రీకాంత్, డీలర్ రాము, పోశెట్టి, మాజీ సర్పంచ్, ఆశన్న, సతీష్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రితీష్, రవికిరణ్, అల్లూరి రాజ నరసింహ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షా సమావేశం


మాట్లాడుతున్న ఏపీడీ నాగవర్ధన్

దస్తురాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఏపీడీ నాగవర్ధన్ మాట్లాడుతూ.. లబ్ధిదారులు మొదటి దశ పనులను పూర్తి చేయాలన్నారు. బిల్లుల విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల కేటాయించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇళ్ల నిర్మాణాలపై పర్యవేక్షణ చేపట్టి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్, ఎంపీడీవో సునీత, ఎంపీవో రమేష్ రెడ్డి, ఐకేపీ ఏపీ డీ చరణ్ దాస్, ఏపీఎం గంగాధర్, ఏపీవో రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో
ఎంతో మేలు


ప్రసంగిస్తున్న ఫైనాన్స్ కమిషన్ చైర్మన్

» జిల్లా అభివృద్ధికి అధికారులు నిరంతర కృషి చేయాలి
» ప్రజా పాలన దినోత్సవ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య
» విపత్కర పరిస్థితుల్లో స్పందించిన తీరు భేష్ అని ప్రభుత్వ యంత్రాంగానికి కితాబు


జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సిరిసిల్ల రాజయ్య

నిర్మల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలతో జిల్లా ప్రజలకు ఎంత గానో లబ్ధి చేకూరిందని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వ హించిన తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినో త్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయగీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాలను అంద జేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛోత్సవ్-పక్షోత్సవ్' కార్యక్ర మానికి సంబంధించిన వాల్ పోస్టర్‌లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మి లతో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు.

వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమ యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను అభినందించారు. విపత్తులో సేవలందించిన అధికారులను ప్రజలు మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి పల్లి భీమ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారు లు, సిబ్బంది, తదితరులున్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం


జెండాను ఆవిష్కరిస్తున్న ఎంఈవో


సారంగాపూర్‌లో ..


కడెంలో..

ముథోల్/సారంగాపూర్/దస్తురాబాద్,/కడెం/ఖానాపూర్,సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. నిజాంల రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, విద్యా వనరుల కార్యాలయం, ముథోల్ గ్రామ పంచాయతీ, పీఎస్ఎస్ కార్యాలయంతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, అలాగే గ్రామాల్లోని గ్రామ పంచాయతీల వద్ద మూడు రంగుల జెండాను ఎగువేసి ఈ వేడుకలు జరుపుకున్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజాపాలన దినోత్సవం నిర్వహించిన అనంతరం వారు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయాశాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యారాణి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ కాంతారావులతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగరవేశారు. పచ్చదనం పరిశుభ్రతపై అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సునీత, జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి గంగాధర్, ఆయా కార్యాలయాల్లో శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. నిర్మల్ జిల్లా కడెం మండలంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవోలో జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై మాన్‌సింగ్, వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొని జాతీయ గీతం ఆలపించారు. మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... సెప్టెం బరు 17 విశిష్టతను తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీ ల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ సుజాత సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శా ఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జీపీవోలతో సమీక్ష

కుంటాల, సెప్టెంబర్, 17 : (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామపంచాయతీ క్లస్టర్‌ల వారీగా ఎంపిక చేసిన జీపీవోలచే బుధవారం ఎన్నికల ప్రత్యేక అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఓటు జాబితా, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమల్‌సింగ్, డీటీ రాకేష్, ఆర్ఐ అడెల్లు, ఉన్నారు.

నర్సాపూర్(జి), రైతు బీమా కుంభకోణంపై విచారణకు ఆదేశం

నర్సాపూర్(జి), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్ మండలంలో జరిగిన రైతు బీమా నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేవాలు జారీ అయ్యాయి. ఈ కుంభకోణంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి విచారణకు ఆదేశించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) అంజి ప్రసాద్ తెలిపారు. నిర్మల్ జిల్లాలో గత కొన్ని రోజులుగా వరదల కారణంగా ఈ విషయంపై నివేదిక పంపడం ఆలస్యమైందని ఆయన వివరించారు. ఈ వ్యవహారంపై అంజి ప్రసాద్ బుధవారం మధ్యాహ్నం డైరెక్టర్‌కు మెయిల్ ద్వారా ఒక లేఖ పంపారు. దీనికి స్పందించిన డాక్టర్ గోపి త్వరలో ఒక విచారణ అధికారిని నియమిస్తారని తెలిపారు.

గౌడ కులస్తులపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

● రాష్ట్ర కన్వీనర్ అమరవేణి నర్సాగౌడ్


మాట్లాడుతున్న సంఘ నాయకులు

లక్ష్మణచాంద, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో గల గౌడ కులస్తులపై అక్కడి గ్రామాభివృద్ధి కమిటీ దాడి చేయటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని లక్ష్మణచాంద మండల గౌడ సంఘం బుధవారం ప్రకటించింది. వడ్యాల్ గ్రామంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గౌడ కులస్తులపై దాడిచేయటం, నిర్బంధించటం అమానవీయ చర్యగా పేర్కొన్నారు. గౌడజన హక్కుల సమితి రాష్ట్ర కన్వీనర్ అమరవేణి నర్సాగౌడ్‌ను అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేయటం కూడా హేయమైన చర్య అని ఆవేదన వెలిబుచ్చారు.గౌడకులస్తులపై వీడీసీ ఆధిపత్యాన్ని నిరోధించాలని, అవసనర ఆదిపత్యం చలాయిస్తు న్న వీడీసీ సభ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నారా గౌడ్, న్యాయవాది అమర గొండ లింగా గౌడ్, మాజీ సర్పంచ్ గంగాధర్ గౌడ్, నాయకులు రవీందర్‌గౌడ్ ఉన్నారు.

పోషకాహార ప్రయోజనాలపై అవగాహన


మాట్లాడుతున్న భైంసా సీడీపీవో రాజశ్రీ

భైంసా, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పోషక ఆహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలపై అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తమ తమ కేంద్రాల పరిధిలో విస్తృత ప్రచారం, పూర్తి స్థాయి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని భైంసా సీడీపీవో రాజశ్రీ సూచించారు. బుధవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో భైంసా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషణ్ అభియాన్ మాసోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రాల పరిధిలో సదస్సులు, సమావేశాలు నిర్వహించి చిన్నారులు, గర్భిణులు, బాలింతరాళ్ల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తచర్యలను విశదీకరించాలని పేర్కొన్నారు.

● స్టాళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్

పోషణ్‌అభియాన్ మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ భైంసా ప్రాజెక్టు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాళ్లు ఏర్పాటు చేసిన పోషక ఆహారాల స్టాళ్లను ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ప్రారంభించారు.

కన్నుల పండువగా విశ్వకర్మ జయంతి


ఎమ్మెల్యేకు పూర్ణకుంభతో స్వాగతం పలుకుతున్న దృశ్యం


భైంసాలో పూజలు నిర్వహిస్తున్న స్వర్ణకారులు

భైంసా/లక్ష్మణచాంద/ఖానాపూర్/నిర్మల్ రూరల్/కుభీర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలోని స్వర్ణకార సంఘ భవనంలో బుధవారం మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా ఘనంగా జరిగాయి. పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఉదయం వేళలో ప్రారంభమైన జయంతి వేడుకలు సాయంత్రం వరకు కోలహలంగా కొనసాగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ శ్రేణులు మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్ర పటాన్ని శోభయమానంగా అలంకరించారు. చిత్రపటం ముందు యజ్ఞం నిర్వహించారు. సాముహికంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. జయంతి వేడుకల్లో పాల్గొన్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ మాట్లాడుతూ సృష్టిలోనున్న సకల కళలకు ఆరాధ్యదైవం మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ పెర్కొన్నారు. ఇందులో భైంసా పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బెజ్జంకి రవీంద్రచారి, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీను, కోశాధికారి వంగల రాజు, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, గౌరవ అధ్యక్షులు బొజ్జ పండరి, జిల్లా ప్రతినిధులు కలికోట రాములు, బేంద్రీ మోహన్, బొజ్జ రవీందర్, రంగు రవి, బెజ్జంకి శ్రీనివాస్, శార్వాణీ సంగీతం నృత్యానికేతన్ నిర్వాహకులు మియాపురం శ్రీవాణితో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ సభ్యులు బిక్కునూరి రాజు, సౌదర్‌పల్లి చంద్రా గౌడ్, ఏలేశ్వరం నరేష్, ఏలేశ్వరం గంగాధర్, ఏలేశ్వరం భూమేష్, పగడపల్లి రాజేందర్,పాల్గొన్నారు. శ్రీ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఉత్తర వాహిని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా పట్టణంలోని విశ్వకర్మ ఆలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభతో స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. కుభీర్‌లోని విశ్వబ్రాహ్మణ సంఘంలో బుధవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాజు, సభ్యులు దత్తాత్రి, ప్రసాద్, సాయినాథ్ ఉన్నారు.

జడ్పీలో తెలంగాణ
ప్రజాపాలన వేడుకలు


జెండా వందనం చేస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి):జిల్లాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవవేడుకలు పట్టణంలోనిజిల్లా పరిషత్ (జడ్పీ) కార్యాలయంలో బుధవారంఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభివన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉద్యో గులకు, సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలి యజేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పీ సీఈవో గోవింద్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు
నిధులు మంజూరు చేయాలి

» మంత్రి సీతక్కకు ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి విజ్ఞప్తి


మంత్రి సీతక్కకు వినతి పత్రం అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా,సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): భారీవర్షాలతో దెబ్బతిన్న నియోజక వర్గ పరిధిలోని రోడ్లకు వెంటనే మరమ్మత్తులు నిర్వహింప చేసేందుకు గాను నిధులు మంజూరు చేయాలని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను కలిసి పలు సమస్యల పరిష్కారం, దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులపై వినతి పత్రం చేశారు. నియోజక వర్గ పరిధిలోని తానూర్ మండలం ఝరి (బి) గ్రామానికి వెళ్లే మార్గంలోని లో లెవల్ వంతెలను హైలెవల్ వంతెనగా నిర్మించాలని,ఝరి(బి)తండా నుంచి అర్అండ్‌బీ జంక్షన్ రోడ్డు వరకు బీటీ రోడ్డు రెన్యూవల్ చేయాలని కోరారు. ఇందులో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఫారుఖ్ హైమద్, తానూర్ మాజీఎంపీపీ బాశెట్టి రాజన్నలతో పాటుపలువురు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులున్నారు.

రైతాంగ సమస్యల
పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

» ముథోల్ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్


భైంసాలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

భైంసా, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర సర్కార్ విఫలమయ్యిందని బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్ ఆరోపించారు. బుధవారం భైంసాలో పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదే పదే ప్రకటించే ప్రభుత్వం ప్రస్తుతం రైతులు యూరియా కొరతతో ఎదుర్కొంటున్న సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందిస్తామని సర్వే నిర్వహించి పరిహారం అందించే విషయంలో జాప్యపు విధానాలను అవలంభిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ తీరుతో రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఇందులో పార్టీ ప్రతినిధులు పెంట దశరథ్, రావుల పోశెట్టి, నిమ్మ సురేష్, కపిల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు


బతుకమ్మలతో వెలుతున్న ఆల్ఫోర్స్ విద్యార్థులు

భైంసా, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో బుధవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీలు సంప్రదాయ వేషధారణలో వేడుకల్లో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించారు. పాఠశాల అవరణలో బతుకమ్మను పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటాలు వేస్తూ, నృత్యాలు చేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని సందడి చేశారు.ముందస్తు బతుకమ్మ వేడుకలు అహూతులను విశేషంగా అలరారించాయి.వేడుకల చివరలో విద్యార్థినీలు బతుకమ్మలను తలలపై పెట్టుకొని వెళ్లి గడ్డెన్నవాగు ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు.